విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 14 మే 2025   8 పేజీలు

చెరువులు కనుమరుగు

◆ మైనింగ్ కోసం చెరువులకు అడ్డుకట్ట
◆ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

విశాలాంధ్ర - సీతానగరం: కనుమరుగవుతున్న చెరువుల పై పీజీఆర్ఎస్‌లో వరుస ఫిర్యాదుల పై జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్జీదారుడు చిడిపి నకుల సురేష్ వద్ద మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్జీల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అర్జీలలో ప్రధానంగా నాగంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 60 ఎకరాల విస్తీర్ణం కలిగిన రెండు చెరువులు కనుమరుగు అవుతున్నాయి అని, ఈ చెరువులకు నీరు వచ్చే 70 ఎకరాల పెద్ద చెరువుకు అడ్డంగా రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఈ రెండు చెరువులు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. దీనితో పాటు నీటి నిల్వలకు ▶మిగతా 2లో..

పెద్దాపురం నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్

◆ శంకుస్థాపనలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్, కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే చిన్నరాజప్ప

విశాలాంధ్రబ్యూరో -కాకినాడ : కాకినాడ జిల్లా పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పెద్దాపురం ఏడీబీ రోడ్డు వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రూ. 13 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్‌కు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్తు తరాల కోసం ఆలోచించే నాయకుడన్నారు. ఉపాధి కల్పనతో పాటు ఆర్థికంగా రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం కోసమే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి అని చంద్రబాబు పిలుపునిస్తే చాలా మంది ఎగతాళి చేశారని కానీ ఆ ఫలితాలను మనం గత 20 ఏళ్లలో చూశామన్నారు. విజన్-2047 ద్వారా స్వర్ణాంధ్ర సాధించాలంటే పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి చాలా అవసరం మని, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కారణంగా ఉపాధి కల్పన జరగడమే కాకుండా ఆర్థికంగానూ ▶మిగతా 2లో..

పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి
మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు,కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. మంగళవారం జంగారెడ్డి గూడెం సీపీఐ కార్యాలయంలో చంద్రయ్య అధ్యక్షతన తాడువాయి గ్రామ శాఖ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందించేది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశంలో దున్నేవాడికే భూమి కావాలని, మహిళలకు ఓటు హక్కు, ఆస్తిలో వాటా కోసం ఈ దేశంలో కార్మిక వర్గ రక్షణ కోసం, పేదలు, రైతులు, కష్టజీవుల కార్మికవర్గ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవు తున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ▶మిగతా 2లో..

పాఠశాలల పునర్నిర్మాణం జీవో 19 విడుదల

■ ఇకనుంచి 9 రకాల బడులు
■ ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: పాఠశాల విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో మెరుగైన అభ్యసనా ఫలితాలు సాధించాలన్న ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వులలో స్పష్టంగా కనిపిస్తోంది. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రైవేటు బడుల వైపు వెళ్ళకుండా ఆపడం,డ్రాప్ అవుట్ లను తగ్గించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 19, తేదీ 13/5/2025 పేరుతో ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ జీఓ ప్రకారం ఇకనుంచి రాష్ట్ర వ్యాప్తంగా 9 రకాల రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతాయి.

సాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్:(అంగన్వాడి సెంటర్లు) ప్రీ ప్రైమరీ 1,2 తరగతులు ఉంటాయి.

ఫౌండేషన్ స్కూల్స్ : అంగన్వాడి, 1,2 తరగతులు ఉంటాయి.

బేసిక్ ప్రైమరీ స్కూల్స్ :(59 రోలు ఉండాలి). 1 నుంచి 5తరగతులు, అంగన్వాడి బడి ఉంటుంది.

మోడల్ ప్రైమరీ స్కూల్స్ :(రోలు 60 ఉండాలి). 1 నుంచి 5 తరగతులు ,అంగన్వాడీ బడి ఉంటుంది.

యూపీ స్కూలు: 1నుంచి 8 తరగతులు, అంగన్వాడీ బడి ఉంటుంది.

హైస్కూలు: 6 నుంచి 10 తరగతులు ఉంటాయి.

హైస్కూల్ ప్లస్: 6 నుంచి 12 తరగతులు ఉంటాయి.

హైస్కూల్ ప్లస్: 1 నుంచి 12 తరగతులు ఉంటాయి. గతంలో చేపట్టిన పాఠశాలల ▶మిగతా 2లో..

మనమిత్ర సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను 9552300009 ద్వారా పొందవచ్చునని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ చేతుల

మీదుగా "మన మిత్ర" స్టాండీలను మండలాల వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ధ్రువపత్రాలన్నీ వాట్సాప్ ద్వారానే ప్రజలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్)ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తొలి విడత పెద్ద మొత్తంలో సేవలను వాట్సప్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండానే, మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌లో నమోదు చేసుకోవచ్చు ▶మిగతా 2లో..

జాబ్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-దెందులూరు: జాబ్ కార్డులు పొందిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో సాగునీటి అవసరాలకు ఉపయోగపడే 68 ఎకరాలు క్రొత్త చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు, మజ్జిగ వంటివి అందించాలని, ఎండ దెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఉదయం గం.6నుండే పనులు ప్రారంభించి 10 లోపున పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి బాట పట్టాలని, గ్రామాలలో రోడ్లు,డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఉపాధి హామీ పథకం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. 130 మంది ఉపాధి హామీ శ్రామికులతో చేపట్టిన పనులలో మంగళవారం ఎంత మంది పనికి వచ్చారని మస్తరు షీటును పరిశీలించారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉన్నాయా, సమస్యలు ఉంటే తెలియజేయాలని, పనికి హాజరు కానివారికి మస్తరు వేసి డబ్బులు జమ చేస్తున్నారా, డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా,ఉపాధి హామీ పనులు లేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అనేక ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానాలను తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, రైతులకు,గ్రామ ప్రజలకు ఉపయోగ పడేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని సూచించారు. జాబ్ కార్డు పొందిన వారికి ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని, నిర్ణీత సమయంలోగా వారి వారి ఖాతాలకు డబ్బులు జమచేసి, వారికి తెలియజేయాలని డ్వామా అధికారులకు కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు, తహశీల్దారు బి.సుమతి,యంపిడివో కె.శ్రీదేవి,ఏపివో పి.ఫాతిమా, గ్రామ సర్పంచి సన్నిపల్లి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి యన్.రవికిషోర్, మాజీ గ్రామ సర్పంచి యలమర్తి శ్రీనుబాబు,గ్రామ సచివాలయం,జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామ నాయకులు, ఉపాధిహామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత కాలనీలు

విశాలాంధ్ర - నరసాపురం: రాష్ట్రంలో దళితుల కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ అన్నారు. నరసాపురం నియోజకవర్గం రుస్తుంబాద్‌లో మాల మహానాడు సీనియర్ నాయకులు దాసరి రాజు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా దళిత కాలనీలో అభివృద్ధి నోచుకోవడం లేదన్నారు. అధికారులు పూర్తిగా దృష్టి పెట్టడం లేదని వాపోయారు. గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, విద్యుత్ సదుపాయాలు కొరతగా ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చెయ్యాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీరు సదుపాయం యుద్ధ ప్రాతిపదికనా మంచినీరుఅందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోలాటి ప్రసాదరావు, నాయకులు వర్ధనపు అజిత్, అజిత్, శ్రీను, రాజు, మానుకొండ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర-పాలకోడేరు : పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పది ఎకరాల గడ్డి వాము దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే విస్సాకోడేరు గ్రామానికి చెందిన రైతు బండారు సత్యనారాయణ పశు గ్రాసం నిమిత్తం పది ఎకరాల ఎండు గడ్డిని నిల్వ చేసుకోగా ప్రమాదవశాత్తు ఆ గడ్డివాముకు నిప్పు అంటుకోవడంతో ఉవ్వెత్తిన ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో స్థానికులు భీమవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఏ డి ఎఫ్ ఓ సూర్య ప్రకాశం నేతృత్వంలో సుమారు గంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావ డంతో పెను ప్రమాదం తప్పింది. ఈ అగ్ని ప్రమాదం వల్ల సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు ఏ డి ఎఫ్ ఓ సూర్య ప్రకాశం తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: ప్రతి ఒక్కరు బాలల హక్కుల పై అవగాహన పెంచుకోవాలని మాధవరం సెక్టర్ సూపర్వైజర్ కె.శ్రీదేవి అన్నారు. మంగళ వారం తాడేపల్లి గూడెం మండలం మాధవరం సెక్టర్ పరిధిలోని అప్పారావుపేట గ్రామం అంగన్వాడి కేంద్రంలో కిశోర్ వికాసం వేసవి కార్యక్రమంల్లో భాగంగా సెషన్ -4 కార్యక్రమం నిర్వహించారు. ఈ సెషన్‌లో బాలల హక్కులు, పోక్సో చట్టం గుర్చి 11 నుండి 18 సంవత్సరాల బాలికలకు అవగాహన కల్పించారు. కౌమార దశలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ కార్యదర్శి జి. బేబీ రాణి, ఆరోగ్య కార్యకర్తలు ఝాన్సీ లక్ష్మీబాయి, బి. మణి, అంగన్వాడీ కార్యకర్తలు పి. సత్యవతి, కె. కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కనుమరుగు (1వ పేజీ తరువాయి)

దగ్గరలో మైనింగ్ అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. మరి ముఖ్యంగా బ్లాస్టింగ్ అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుకబట్టీల నిర్వహణ చేస్తున్నారు. వీటికి అవసరమయ్యే మట్టి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అనధికారికంగా వాడుకుంటున్నారు. ఈ అర్జీల పై అధికారులు సంబంధిత శాఖ అధికారులకు అప్పగిస్తూ గ్రామ పంచాయతీ ద్వారా వెంటనే సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. అక్రమ మైనింగ్ పై కూడా సంబంధిత శాఖ అధికారులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ. శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం. భారతి, ఎస్ఐ డి.రామ్ కుమార్, ఆర్ఐ రవి, సీనియర్ అసిస్టెంట్ మురళి, అన్ని గ్రామాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చర్యలు

ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్

విశాలాంధ్ర - ఏలూరు: లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్ హెచ్చరించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి ఛాంబర్లో పిసిపియన్ డిటి యాక్టు 1994 (గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం) పై సంబంధిత అధికారులతో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని దేనిలోనూ తక్కువ కాదన్నారు. పుట్ట బోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా విచారకరమని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 115 స్కానింగు సెంటర్లలో ఎప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలని అన్నారు. ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం అందించినా వారి పేర్లను గోప్యంగా ఉంచాలని తెలిపారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్లి విచారణ చేసి,రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,భారీ జరిమానా విధించాలని ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ అన్నారు. ఈ సమావేశంలో డా.యం. నాగేశ్వర రావు,డెమో ఇంచార్జి డా.కె.ప్రదీప్తి, కమిటీ సభ్యులు నాగారత్నం, న్యాయవాది వడ్డి సత్యారావి, హెల్త్ ఎద్యుకేటరు యన్.విజయకుమార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

జీవో విడుదల

(1వ పేజీ తరువాయి)

రిస్ట్రక్చరింగ్ వలన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో రోల్ గణనీయంగా తగ్గి పోయింది. లక్షలాది మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్ళిపోయారు. డ్రాప్ ఔట్ల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా 3,4,5 తరగతులను హైస్కూల్స్‌లో విలీనం చేయడం వలన ఉపాధ్యాయులపై పని ఒత్తిడి మరింత పెరిగింది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాల విద్యాశాఖ రూపకల్పన చేసిన పాఠశాలల పునర్నిర్మాణ జీవోను ప్రభుత్వం ఆమోదించింది.

ఇక పైన పేర్కొన్న పాఠశాలల్లో అమలు చేయాల్సిన అకాడమిక్ క్యాలెండర్, మోడల్ టైం టేబుల్, ఉపాధ్యాయులకు మోడల్ వర్క్ లోడ్ తదితర అంశాలను త్వరలో పాఠశాల విద్యాశాఖ రూపకల్పన చేసి విడుదల చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన జీఓ 19 లో పేర్కొంది.

సద్వినియోగం చేసుకోవాలి

(1వ పేజీ తరువాయి)

అన్నారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పనిచేస్తుందన్నారు. దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్, తదితర శాఖలలో చెల్లింపులు, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు, వివిధ రకాల ధ్రువపత్రాలు జారీ సేవలు పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కృషి చేయాలి (1వ పేజీ తరువాయి)

తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, కులం, మతం పేరుతో పేదలను వంచనకు గురి చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా పేదలందరికీ వంద రోజులు పని కల్పించాలని,వందరోజుల పని దినాలు కల్పించాలంటే కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని, కానీ కేంద్ర ప్రభుత్వం రూ.83 వేల కోట్లు కేటాయించి మంజూరు చేయడంలో అనేక కొర్రీలు పెడుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వ్యవసాయ కార్మికులకు సమగ్ర రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గొలిమే బాలయేసు, జంగారెడ్డిగూడెం మండలం నాయకులు సుంకర రాధాకృష్ణ, చందా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పార్కు (1వ పేజీ తరువాయి)

రాష్ట్రం పరిపుష్టం అవుతుందన్నారు. మరో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..భారతదేశం ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందన్నారు. వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగంపై ఆధారపడేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్కులలో పెద్దాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్కు అతిపెద్దదన్నారు. సుమారుగా 29 ఎకరాల్లో రూ.13కోట్ల వ్యయంతో ఈ పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పార్కు ద్వారా 5వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుకోవచ్చు అని ఆయన తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీరమణి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. రమణారెడ్డి, డీఎల్డీవో కెఎస్వీ ప్రసాద్ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇరువురు వైసీపీ నాయకుల హఠాన్మరణం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో ఇరువురు వైసీపీ నాయకులు హఠాన్మరణం చెందారు. ముడిచెర్లలో రంగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు, ముడిచెర్ల ఎంపిటిసి సోదరుడు ముల్లంగి లోకనాథ్ రెడ్డి(62) హఠాన్మరణం చెందారు. ఈయనకు భార్య ఉంది. మృతుని సోదరుడు ప్రభాకరరెడ్డి ప్రస్తుతం ముడిచర్ల ఎంపీటీసీగా ఉన్నారు. నరసన్నపాలెంలో చల్లగొళ్ళ రాంబాబు(54) హఠాన్మరణం చెందారు. ఈయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లింగపాలెం మండలంలో ఇరువురు వైసీపీ నాయకులు మృతి చెందటం పట్ల ఈ పార్టీకి చెందిన నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు తరలి వెళ్లి వీరికి నివాళులు అర్పించారు. వీరి మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. వీరిరువురు గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చర్చి ప్రతిష్ట

విశాలాంధ్ర-లింగపాలెం: పాచ్చానగరం పంచాయతీలోని తొమండ్రు గూడెంలో నూతనంగా నిర్మించిన వేలాంగిణి మేరీ మాత చర్చి ప్రతిష్ట జరిగింది. చర్చిని ఆర్.సి.యం క్రైస్తవ సంస్థ పీఠాధిపతులు పొలిమేర జయరావు ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ హాజరయ్యారు. చర్చి ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతులను, ఎమ్మెల్యేను స్థానికులు ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన చర్చిలో ప్రజలకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మతగురువులు, బోధకులు,సిస్టర్స్ పాల్గొన్నారు.

భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్‌గా వలవల మల్లికార్జున్‌రావు

విశాలాంధ్ర-పెంటపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్‌గా తాడేపల్లిగూడెం తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ను, రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆయన నియామకం పట్ల తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహంతో సంబరాలు చేసు కున్నారు. కూటమి ఒప్పందంలో భాగంగా పార్టీ పెద్దలు బాబ్జికి ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రస్థాయి పదవి లభించడం ఆనందదాయకమని తెలుగుదేశం శ్రేణులు ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పెంటపాడు మండల తెదేపా అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి అప్పన్న, నీటి వినియోగదారుల పంపిణీ కమిటీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్,బుద్దన ధనరాజు,కొల్లూరి నాగరాజు, నాళం వెంకటేశ్వరరావు, చిరంజీవి, పెంటపాడు మండలం కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో బాబ్జిని కలిసి అభినందనలు తెలియజేశారు.

భారత దేశానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నిడమర్రు: ఏప్రిల్ 22 వ తేదీన పెహల్గాం ఉగ్రవాదుల దాడి చేసిన నేపథ్యంలో, పాకిస్థాన్ పై చేస్తున్న ధర్మ యుద్ధానికి ఆపరేషన్-సిందూర్‌కు మనందరం నైతిక మద్దతు తెలిపి ఆ పోరాటంలో ఉన్న సైనికులకు, దేశానికి నాయకత్వం వహిస్తున్న భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకి భగవంతుని ఆశీస్సులు దైవబలం మెండుగా ఉండాలని ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మ రాజు అన్నారు. మంగళ వారం జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తమిళనాడు తిరుచందూర్ లో షష్ట షణ్ముఖ క్షేత్రాలలో నియోజకవర్గ జనసైనికులతో కలిసి ఎమ్మెల్యే ధర్మరాజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సత్కరించిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

విశాలాంధ్ర -భీమవరం: గవర్నర్ చేతులు మీదుగా రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జకరయ్యలు శాలువాతో

సత్కరించి, చిత్ర పటాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ, రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడుతూ కలెక్టర్ స్ఫూర్తితో జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంలో భీమవరం డివిజన్ అధ్యక్షులు కెనడి, నరసాపురం డివిజన్ అధ్యక్షులు సత్తిబాబు, అత్తిలి మండల విఆర్‌ఓలు రామకృష్ణ, గోపికృష్ణ కుమార్ భీమవరం వీఆర్వోలు ప్రజ్యోతన, పార్వతి,విజయ, కిరణ్మయి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో

భక్తులకు దర్శనం ఇచ్చారు.స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకొన్నారు.భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంవద్ద నున్న మజ్జిగ చలివేంద్రంవద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ. 1 లక్ష87 వేల132లు సమకూరిందని, సుమారు 1,500 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదానసత్రంలో అన్నప్రసాద వితరణ చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధి కారిణి ఆర్.వి. చందన తెలిపారు. భక్తులకు దేవస్థాన పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారు.

50 శాతం రాయితీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు

విశాలాంధ్ర-టి.నరసాపురం: రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి బి.సుమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రైతు సేవ కేంద్రాల్లో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. మండలంలో మొత్తంగా జనుము 189 క్వింటాలు, జీలుగు 20 క్వింటాలు, పిల్లి పెసర 10 క్వింటాలు, పిడిఎంఎస్ 175కిట్లు రైతులకు అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. కావాల్సిన రైతులకు జీలుగు 10 కేజీల బాగ్ రూ. 615, జనుము 10కేజీల బాగ్ రూ. 545, పిల్లిపెసర కేజీల బాగ్ రూ. 720, పిడిఎంఎస్ కిట్లు రూ.1050 రూపాయలకూ 50 శాతం రాయితీపై అందిస్తున్నామని అన్నారు. కావలసిన రైతులు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మండలంలో 1600 మట్టి నమూనాలు భూసార పరీక్షల నిమిత్తం సేకరించాల్సి ఉన్నాయి. భూసార పరీక్షలు చేయించుకునే రైతులు రైతు సేవ కేంద్రం వద్ద సంప్రదించాలని ఆమె తెలిపారు.

20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర-ఏలూరు: ఈ నెల 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని ఏలూరు నగర జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం(ఏఐటియుసి) పిలుపునిచ్చింది. మంగళవారం ఏలూరు 1 టౌన్ మార్కెట్లో జలవాని సెంటర్ వద్ద ఏలూరు పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మికుల (ఏఐటియుసి) ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని మెయిన్ మార్కెట్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, జిల్లా నాయకులు పి. కిషోర్, ఏలూరు ఏరియా కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం స్వాతంత్ర్య పూర్వం నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు.లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల హక్కులను హరిస్తున్నదని విమర్శించారు. 4లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఒక్కొక్కటిగా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకే కట్టబెడుతుందని, ప్రభుత్వ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, అధిక ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర,

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో యావత్తు కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు పట్టణ జట్లు బండ్ల కార్మిక సంఘం ఏఐటియుసి నాయకత్వంలో మర్చంట్ ఛాంబరు వారికి అగ్రిమెంట్ డిమాండ్స్ ఇచ్చామని, ఇంకా చర్చలకు పిలవలేదని తక్షణమే యూనియన్‌తో చర్చలు జరిపి, నూతన వేతన ఒప్పందం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కోలా వెంకట భాస్కరరావు, ఏలూరు నగర జట్లు బండ్ల కార్మిక సంఘం యూనియన్ నాయకులు సిరి సొర్ల సోమేశ్వరరావు, పెచ్చెటి నూకరాజు, కరణం సురేష్, కంటపరెడ్డి భాస్కర,సుందరపు శ్రీను,గేదెల ఈశ్వరరావు, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - బుట్టాయగూడెం: మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జర్నలిస్టులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా నూకల కాంతి నాథ్, అధ్యక్షుడిగా కట్టా మధు సుందర్ బాబు, ఉపాధ్యక్షుడిగా మర్రి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా అందుగుల నానాజీ రావు, సహాయ కార్యదర్శిగా నడపాల సోమరాజు, కోశాధికారిగా నిట్టా రవిలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మధు సుందర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి శ్రీను, ఎస్. రామకృష్ణ, టి. దాసు, డి .ఫణి కుమార్, డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : BHIMAVARAM

O.S.NO.8/2025 (junior Division)

Between :

Kokkiligadda Venkata Ramana ... Plaintiff

And

1. Sorra Yesubabu & Anr ... Defendants

2. Name & Address of the 2nd Defendant :

D-2. Sorra Anantha Raju, S/o Yesubabu, Aged : 23, D.No. 5-132/1, Gedallavampu, Mutyalapalli Village, Mogulturu Mandal, W.G. Dist, A.P. Cell : 9949 482351. No Email. ID.

పై నెంబరు దావాలో మీరు **2nd** ప్రతివాది అయ్యి ఉండి, కోర్టువారు జారీ చేసిన సమన్లు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన **17-06-2025వ సంవత్సరము తేది ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొగలరు. లేని యెడల మీ పరోక్షములో కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు.

Vundavalli Satyanarayana Murthy
B.Com, I.R.P.M., B.L.,
Advocate, Bhimavaram-1

భీమవరం : 12-05-2025

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : BHIMAVARAM

I.A. 25/2025 in O.S.NO.8/2025

Between :

Kokkiligadda Venkata Ramana ... Petitioner/Plaintiff

And

1. Sorra Yesubabu & Anr ... Respondents/ Defendants

2. Name & Address of the 2nd Respondent :

D-2. Sorra Anantha Raju, S/o Yesubabu, Aged : 23, D.No. 5-132/1, Gedallavampu, Mutyalapalli Village, Mogulturu Mandal, W.G. Dist, A.P. Cell : 9949 482351. No Email. ID.

పై నెంబరు పిటీషన్‌లో మీరు **2వ ప్రతివాది** అయ్యి ఉండి, కోర్టువారు జారీ చేసిన నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున **ది. 17-06-2025వ సంవత్సరము తేది ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొగలరు. లేని యెడల మీ పరోక్షములో కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు.

(కోర్టువారు జారీచేసిన ఉత్తర్వులతో)

Vundavalli Satyanarayana Murthy
B.Com, I.R.P.M., B.L.,
Advocate, Bhimavaram-1

భీమవరం : 12-05-2025

కమిషనర్‌కు పదోన్నతి

విశాలాంధ్ర- నరసాపురం: మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య గ్రేడ్ 1 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో సచివాలయాల

సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి. జోసెఫ్ కిషోర్, నరసాపురం మండల అధ్యక్షులు పి.మదన్ మోహన్, ఉపాధ్యక్షురాలు సిహెచ్ విజయ సుధా, ఎగ్జిక్యూటివ్ సంఘ సభ్యులు ఎన్. అశోక్ రాయుడు,టి ఏ రవికుమార్, సత్యానంద, ఎ. సత్యనారాయణ, జి.త్రినాథ్, జి. అనిల్ కుమార్, జి. హరినాథ్, పలువురు పాల్గొన్నారు.

నా పుట్టిన రోజే...ప్రతీకార దినోత్సవం

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

విశాలాంధ్ర- ఉండి : నా పుట్టినరోజు మే 14వ తేదీ ప్రతీకార దినోత్సవంగా జరుపుకుంటున్నానని, ఈ ప్రతీకర దినోత్సవ వేడుకలలో ప్రజలందరూ పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో రఘురామ కృష్ణంరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ 2021 మే 14వ తేదీన గత ప్రభుత్వం రాజద్రోహం కేసు పెట్టి తనును ఎన్ని ఇబ్బందులు పెట్టిందో ప్రజలందరికీ తెలుసునన్నారు. అదే వాళ్ళ చావుకు వచ్చిందని గుర్తు చేశారు. ఆ రోజు నుంచి తన రచ్చబండ కార్యక్రమం మరింత ఉధృతం అయ్యిందని తెలిపారు. గత ప్రభుత్వానికి ప్రజలు కసితో తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. తాను తీసిన గోతిలో తానే పడ్డదని గుర్తు చేశారు. యాదృచ్ఛింగా తన పుట్టినరోజు తనపై రాజు ద్రోహం కేసు పెట్టిన రోజు ఒకటే కావటం పట్ల ఆ రోజుని ప్రతీకార దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన సురక్షితమైన మంచినీరు అందించేందుకు కాలువల ప్రక్షాళన చేపట్టామని స్పష్టం చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్లుగా స్వచ్ఛ జలం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్, వైస్ చైర్మన్, తోట ఫణిబాబు, మంతెన సాయి లచ్చిరాజు అఖిలపక్ష కమిటీ సభ్యులు కన్నెగంటి రూత్ కళ , గులుగుబిల్లి సత్యనారాయణ, ఇరిగేషన్ డిఈ, జెఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా బలహీన పడిన కాపులకు న్యాయం చేకూర్చాలి

విశాలాంధ్ర - నరసాపురం: కాపులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని మాజీ సర్పంచ్, నరసాపురం మండల కాపు సంఘ మాజీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు అన్నారు. బుధవారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధిక శాతం కాపు

సామాజిక వర్గం కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిందన్నారు. బలహీన వర్గానికి చెందిన కాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పింఛను కల్పించాలని, చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న కాపు రాజకీయ నాయ కులు కాపు సామాజిక వర్గానికి ఎటువంటి న్యాయం చేకూర్చలేని పక్షంలో తమ తమ రాజకీయ సభ్యత్వ, పదవులకు రాజీనామాలు చేసి కాపు సంక్షేమం కోసం మాట్లాడాలని లేదంటే కాపుల ద్రోహిగా మిగిలిపోతారన్నారు.

సిబిఎస్ఇ 10 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-ఏలూరు: పటమటలోని ఎన్‌స్ట్ మాథ్యూ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థి వై. మోక్షజ్ఞ, 2025 సంవత్సరపు సి.బి.ఎస్.ఈ. 10వ తరగతి పరీక్షల్లో అద్భుతమైన విజయాన్ని సాధించి అన్ని సబ్జెక్టుల్లో అత్యుత్తమ మార్కులు పొందాడు.

సెప్టెంబర్ 8, 2010న జన్మించిన మోక్షజ్ఞ, సమర్థమైన కుటుంబాన్ని పొందాడు. ఆయన తండ్రి డా.వై.శ్రీనివాసరావు, ఏలూరులో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఆయన తల్లి వై.మాధవి కూడా ప్రోత్సాహకంగా ఆయనకు మద్దతు అందిస్తున్నారు. ఆయన అద్భుతమైన సాధన,ఆయన కృషి, శ్రమను మాత్రమే కాకుండా,తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఇంగ్లీష్ భాష, సాహిత్యంలో 096,తెలుగు 080, గణితంలో 071, శాస్త్రంలో 062,సామాజిక శాస్త్రంలో 083, సమాచార సాంకేతికతలో 086 మార్కులు సాధించి, మోక్షజ్ఞ ప్రతిభకనబరిచాడు.

కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల పరిషత్ నిధులతో అంకాల గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాంతంలో మూడు లక్షల రూపా యల వ్యయంతో కల్వర్టు నిర్మించనున్నట్టు ఎంపీటీసీ సభ్యుడు కింగ్ డేవిడ్ తెలిపారు. మంగళవారం ఎంపీపీ, సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన చేసినట్టు కింగ్ పేర్కొన్నారు.

పెళ్లి కెళ్ళి ప్రాణాలు కోల్పోయాడు

చిన్నంపేటలో విషాదఛాయలు

విశాలాంధ్ర -చాట్రాయి: పెళ్లి కెళ్ళి రోడ్డు ప్రమాదంలో చిన్నం కృష్ణ ప్రాణాలు కోల్పోవడంతో చిన్నంపేటలో విషాదఛాయలు అలముకున్నాయి.

చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన మొగల్ చెరువు నీటి సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నం కృష్ణ అన్నవరం బంధువుల ఇంట్లో పెళ్ళికి వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యంలో భీమడోలు వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ ఏలూరులో తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని మంగళవారం చిన్నం పేట గ్రామానికి తీసుకురావ డంతో గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు కృష్ణ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మాజీ సర్పంచ్ కునికెరి నాగమల్లేశ్వర రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పరసా చెన్నారావు, వైసిపి నాయకులు చింత శ్రీనివాసరావు కృష్ణ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామస్తులంతా వారి నివాసానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పాలకొల్లులో విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర - పాలకొల్లు: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కొత్తపేట 22వ వార్డుకు చెందిన శివరాత్రి ప్రకాష్ (15) ఈనెల 8వ తేదీ నుండి కనబడటం లేదని విద్యార్థి కుటుంబ సభ్యులు విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసులు విచారణ చేస్తున్నారని తెలిపారు.

కనపడకుండా పోయిన విద్యార్థి, స్థానిక హెబ్రోన్ రెసిడెన్షియల్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ.. తమకు కనపడకుండా పోయిన ప్రకాష్ కు సంబంధించి ఎలాంటి ఆచూకీ లభించలేదని, ఎవరికైనా విద్యార్థి ఆచూకీ తెలిస్తే 9381470496, 9949806934, 8008424954 నెంబర్లకు సమాచారం అందించాలని విద్యార్థి బంధువులు కోరారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలోని వ్యవ సాయ, గృహ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా విద్యుత్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 'పునరుద్ధరించ బడు పంపిణీ రంగ పథకం' కింద వ్యవసాయ, వ్యవసాయేతర ఫీడర్ల విభజన, ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,తదితర అంశాలపై విద్యుత్‌శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి 9 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు, గృహ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం 'పునరుద్ధ రించబడు పంపిణీ రంగ పథకం'రూ. 176 కోట్లతో వ్యవసాయ ఫీడర్ల నుండి వ్యవసాయేతర సర్వీసులను వేరుచేసే ఫీడర్ల విభజన కార్యక్రమాలు, రూ. 66.51 కోట్లతో ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన పనులను డిసెంబర్ లోగా పూర్తిచేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో చేపట్టిన 11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సూపెరింటెండెంటింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు, ఈఈలు రాధాకృష్ణ, అంబేద్కర్, శశిధర్,ఖాన్, డిఈ లు,ఏడిఈ లు, ఏఈలు, ప్రభుత్వులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి లక్ష్యం

విశాలాంధ్ర -ఉండి : గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మండల పరిధిలోని ఉనుదురు గ్రామంలో మంచినీటి పైపులైను పంపు హౌస్ ను మంగళవారం పరిశీలించారు. అక్కడనుండి కమ్యూనిటీ హాలు సిసి రోడ్లను స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను కనుమూరి రఘురాం కృష్ణంరాజు రమా దేవి దంపతుల తనయుడు

కనుమూరి భరత్ జనసేన పార్టీ ఉండి నియోజక వర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ప్రారంభించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని చకచక కార్యక్రమాలను చక్కబెట్టారు. రమాదేవి పుట్టిన గ్రామం ఉనుదురు కావడంతో గ్రామ ఆడపడుచుకు స్థానిక ప్రజలు పూలతో కనుమూరు దంపతులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభకు గ్రామ సర్పంచ్ పిన్నమరాజు నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు, రమాదేవి దంపతులు మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పుట్టిన ఊరు రుణం తీర్చుకునే అవకాశం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. కనుమూరి దంపతులను, కుమారుడు భరత్ను గ్రామస్తులు జ్ఞాపికలతో మెమొంటోలతో దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్, ఉండి మార్కెట్ యార్డ్ చైర్మన్ జుత్తిగ నాగరాజు, తెదేపా జిల్లా కార్యదర్శి జుత్తిగ శ్రీనివాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు వీర రాఘవులు, కోనపరాజు రవి వర్మ, గ్రామ సర్పంచ్ పిన్నమరాజు నాగలక్ష్మి ,గ్రామ కార్యదర్శి గాయత్రి, అధికారులు, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కోసమే మాక్ డ్రిల్

విశాలాంధ్ర-ఏలూరు: అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.స్థానిక కలెక్టరేట్లో మంగళ వారం నిర్వహించిన 'మాక్ డ్రిల్ అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలు సంసిద్ధులుగా ఉండేలా,ప్రజలకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కాకినాడ నుండి వచ్చిన కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యులు కూడా ఈ మాక్ డ్రిల్ నిర్వ హించడంలో సహకరించారన్నారు. జిల్లాలో తుఫానులు, వరదలు,వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు 149 అంబులెన్స్ లు, 4000 వేల మంది పారా మెడికల్ సిబ్బంది, 475 మంది ఎన్ సి సి వాలంటీర్లు, 8 ఫైర్ ఇంజన్లు, 40 అగ్నిమాపక పరికరాలతో పాటు పోలీసు, రెవిన్యూ,ఫైర్, రాష్ట్ర విపత్తు నివారణ సిబ్బంది ఉన్నారన్నారు. వీరందరితో మండలాలలో అత్యవ సర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవడంపై' మాక్ డ్రిల్స్'నిర్వహించి అవగాహన కలిగిస్తున్నామన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తెర్లి పెద్దింట్లు W/o. బాబీ, డోర్‌నెం. 101/2, ఎస్సీ పేట, చిననిండ్రకొలను, నిడమర్రు మండలం, పిన్: 534406, ఏలూరు జిల్లా., నేను ది.25.03.2025వ తేదీన ఉదయం 11గం॥లకు చినినిండ్రకొలను నుండి నిడమర్రు సెంటర్‌కు ప్రయాణమయ్యి వెళ్లుచుండగా పెదనిండ్రకొలను గ్రామంలో పాలిథిన్ కవర్లోని నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. P9549887 పడిపోయినది.

ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరి కైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

కమిషనర్ భాను ప్రతాప్

విశాలాంధ్ర- ఏలూరు : నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భానుప్రతాప్ సూచించారు.

కారుణ్య నియామ కాల్లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన అరవ సుష్మ కుమారి కుమారుడు గూడ దేవాశిష్ కిరణ్‌ను పార్కు గార్డెన్ గా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన దుర్గాసి సుధాకర్ భార్య జాహ్నవికి రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియో చెక్కును నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, మేనేజర్ మూర్తి తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో వాణి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కూలీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన

వేతనాన్ని ప్రతిరోజు కూలీలు పొందేలా పనులు చేయాలని ఈమె కోరారు. ఎండలో ఎక్కువగా ఉన్నందున ఎండ రాకముందే పనులు ముగించేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి పథకంలో చేసే పనుల వల్ల గ్రామాల అభివృద్ధి చెందాలని ఈమె ఆకాంక్షించారు. పనులకొచ్చే ఉపాధి కూలీలకు ఇబ్బందులు ఉంటే తెలియచెప్పాలని ఈమె కోరారు. గ్రామంలో జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవోతో పాటు ఉపాధి ఏపీఓ వరలక్ష్మి ఉన్నారు.

రైతులను వేధిస్తున్న జీలుగుమిల్లి సొసైటీ

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : సన్న చిన్న కారు రైతులకు సొసైటీలు శాపంగా మారాయి. రైతులకు రుణాలు మంజూరు చేసి తర్వాత సొసైటీ సిబ్బంది వేధిస్తున్నారు. రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బహిరంగ వేలం పాట నిర్వహించడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీలుగుమిల్లి సొసైటీలో 169 మంది రైతులు బకాయిలు చెల్లించాల్సి ఉంది. సొసైటీ అధికారులు కుట్రపూరితంగా ఒక రైతు కుటుంబానికి చెందినవి మాత్రమే కరపత్రం వేయించి గ్రామాలలో పంచటం విడ్డూరంగా ఉందని రైతులు ప్రశ్నిస్తున్నారు. అన్ని పార్టీలకు చెందిన రైతులు ఉండగా ఒక రైతుకు చెందినది మాత్రమే గ్రామాలలో ప్రచారం చేయడం తగదని అన్నారు. సొసైటీ అధికారులు బకాయిలు కట్టని రైతులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు నోటీసులు ఇవ్వకుండా బహిరంగ వేలం వేయడం అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు .ఒక రైతు కుటుంబాన్ని అల్లరి చేసి వారి ప్రతిష్టకు భంగం కలిగిస్తుండటం సొసైటీ అధికారుల పన్నాగం. సొసైటీలు రైతుల అభివృద్ధికి సహకరించకపోగా వారిని మానసికంగా వేధించటం వారి డ్యూటీ అయ్యింది. అధికారులు శాఖా పరంగా చర్యలు తీసుకోకుండా వారు ఇష్టం వచ్చినట్లు కరపత్రాలు వేయించి అవమానపరచడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రైతులు మనోవేదనకు గురి అవుతున్నారు .సొసైటీ అధికారులు ఇకనైనా రైతులను పిలిపించి బకాయిలు కట్టాలని లేనిపక్షంలో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించి రైతులను ప్రోత్సహించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాక చిన్నబ్బాయి నియమితులయ్యారు కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారిగా దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెలగా రామకృష్ణను జిల్లా కాంగ్రెస్ పార్టీల కోశాధికారిగా నియమితుల య్యారు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలారెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డికి పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - దేవరపల్లి : చంద్రన్న స్వయం ఉపాధి దేవర పల్లి మండలం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులకు ఈనెల 16వ తేదీ నుండి 17వ తేదీ వరకు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లా డుతూ ఈనెల 16న రామన్నపాలెం ఉదయం 10 గంటలకు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ముఖాముఖి హాజరై ఎంపిక ప్రక్రియ పూర్తిచేయటం జరుగుతుందని ఆయన తెలిపారు ముఖాముఖి హాజరై దరఖాస్తుదారులందరూ ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం మొదలగు నక్కళ్ళతో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయాన్ని తెలియపరిచే నిమిత్తం గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని కార్యదర్శులను ఎంపీడీవో ఆదేశించారు.

ఆదిత్యరెడ్డి సత్కార సభకు విచ్చేయండి

విశాలాంధ్ర - అనపర్తి : సామాజిక సేవా సంఘాల ఐక్యతకు విశిష్ట మైన కృషి చేసిన వెలగల విజయ ఆదిత్య రెడ్డికి గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా జరిగే సన్మాన కార్యక్రమంలో రెడ్డి సోదరులంతా పాల్గొనాలని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం త్రినాధ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘంలో పి ఆర్ వోగా సేవలందిస్తున్న వెలగల విజయ ఆదిత్య రెడ్డికి అమెరికాలోని మెరిట్ కౌన్సిల్ యూనివర్సిటీ(న్యూ జెర్సీ) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా నేడు (బుధవారం) రావులపాలెం వేమన రెడ్డి కల్చరల్ కళ్యాణమండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోస్తాంధ్రలోని ప్రతి గ్రామ రెడ్డి సంఘాల సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కర్రి త్రినాధ రెడ్డి, తాడి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

కాలం చెల్లిన బీరు ధ్వంసం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండల తుపాకులగూడెం రెవెన్యూ పరిధి లో గల బీరు ఫ్యాక్టరీ లో కాలం చెల్లిపోయి నిల్వ ఉన్న సుమారు ఆరువేల కేసుల బీర్ సీసాల ను డిస్ట్రాయ్ ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు సమాచారం. ఇలోయస్ బ్రావరిజస్ కు చెందిన బీర్ ఫ్యాక్టరీ లో బీర్ తయారు అవుతోంది. బూమ్ బీరా కంపెనీ గడువు ముగియటం తోకాలం చెల్లిన బీర్ నిల్వ ఉండిపోవటం వల్ల దీనికి చెందిన బీర్‌ను అధికారుల సమక్షం లో కాలం చెల్లిన స్టాక్ ను డిస్ట్రాయ్ చేసే పని చేపట్టారు. సుమారు ఆరువేల కేసులను ధ్వంసం చేయాల్సి ఉండగా ఇప్పటికి సుమారు 2000 కేసుల బీర్ సీసాలను మాత్రం ధ్వసం చేసినట్లు తెలుస్తోంది. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

సర్వదేవతలకు సైన్యాధ్యక్షులు సుబ్రహ్మణ్యస్వామి: మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - అనపర్తి : పురాణ ఇతిహాసాల్లో చెప్పిన విధంగా దేవతలకు సర్వ సైన్య అధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అని అసుర్ల నుండి సూరులను కాపాడినట్టే భారతదేశాన్ని మన సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతున్నారని రాష్ట్ర పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళ వారం బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర సిద్ధ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి శత్రు మూకలపై పోరాడే శక్తి సామర్థ్యాలు సాంకేతిక, పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు భగవంతుడి ఆశీస్సులు కావాలని, నరేంద్ర మోడీకి భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర, కుతంత్రాలను తిప్పి కొట్టిన ప్రధాని మోదీ, భారత సైన్యా నికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఉద్దే శంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదే శాలతో పూజలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలని ట్రాక్టర్ డ్రైవర్ల నిరసన

విశాలాంధ్ర - సీతానగరం : ఉపాధి కల్పించాలంటూ ట్రాక్టర్ డ్రైవర్లు నిరసన తెలిపారు. మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయితీ పరిధిలో ప్రక్కిలంక రెవెన్యూ పరిధిలో పట్టాభూములలో ఇసుక తొలకాల కాలకు అధికారులు అనుమతులు మంజూరు చేశారు. అయితే మంగళవారం రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్లు తమకు ర్యాంపులో ఉపాధి కల్పించాలి అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 20 సవంత్సరాల నుండి ఇసుక ర్యాంపుల నుండి ఇసుకను డంపింగ్ చేసి జీవనోపాది పొందాము.అయితే ఇప్పుడు ఈ ర్యాంపు వాళ్లు ఇసుకను డైరెక్టుగా లారీలతో తోలుతున్నారు. దీనివలన వారి జీవనోపాది కోల్పోయామని, దీనిమీద ఆధారపడి సుమారు 80 కుటుంబాల వారు జీవించుచున్నారు. కావున మాకు జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు, నాయకులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో పరిమి శ్రీను, చిట్టూరి శ్రీను, పుటగంటి సాయి, చిట్టూరి రాజు, అయ్యప్ప, కాంద్రు చౌదరి, చంద్రు హరి పాల్గొన్నారు

శేషారావుకు జనసేన కౌన్సిలర్ల అభినందనలు

విశాలాంధ్ర - నిడదవోలు : అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా కార్యకర్తలకు, నాయకు లకు అండగా నిలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి పరచిన మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థచైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కౌన్సిలర్ల బృందం వెలివెన్నులోని శేషారావు స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. వారి వెంట టిడిపి కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, జనసేన నాయకులు డాక్టర్ తోపరాల కళ్యాణకృష్ణ, గంగుల గోపి యాదవ్, గాజుల రంగారావు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కడియం : హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి మంగళవారం కడియం మండలం, కడియపులంక శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు సర్పంచ్ పాటంశెట్టి రాంజీ ఘన స్వాగతం పలికారు. ఆలయ పండితులు ఆమెను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారు గతంలో కళ్ళు తెరిచి భక్తులకు దర్శనమిచ్చి, చింతకింద మహాలక్ష్మి గా పూజింప బడుతున్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పంతం గణపతి, జనసేన వీర మహిళ బోడపాటి రాజేశ్వరి, మల్లు బాబి, ఆలయ కమిటీ రావిపాటి రామకృష్ణ, వెంకటేశ్వరరావు, ప్రగడ రెడ్డి రాంబాబు, పల్ల ప్రసాద్, పంతం శ్రీనివాస్, మద్దినాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో జిబిఆర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అనపర్తి : ఇటీవల విడుదలైన ఆదికవి నన్నయ యూనివర్సిటీ యూజీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ ఎన్‌పిఅబ్బాయి రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బీకాం కంప్యూటర్స్ ఆనర్స్ విభా గంలో జి జాహ్నవి లక్ష్మి 9.46 ఎస్జీపిఏ, వివిఆర్‌ఎల్ శిరీష 9.33, జి లక్ష్మీ సుప్రియ 8.92, బీఎస్సీ కంప్యూ టర్స్ ఆనర్స్ విభాగంలో ఐపీఎల్ అనిత దేవి 9.42, ఏ ఆర్ గాయత్రి 9.13, ఎం లావణ్య 8.92 గ్రేడ్లు సాధిం చినట్టు ప్రిన్సిపల్ చెప్పారు.అదే విధంగా బీఎస్సీ జువాలజీ ఆనర్స్ విభాగంలో కె ధనలక్ష్మి 9.25, ఆర్ శ్రీ లక్ష్మీ దుర్గ 9.13, బి కవిత 8.67 బీసీఏ ఆనర్స్ విభాగంలో ఎస్ హర్షిత 9.00 ఎస్ ఇందు 8.75 సిహెచ్ వెంకట లక్ష్మి 8.67 ఎస్ కాజల్ 8.67 ఎస్ జి పి ఎల్ సాధించి నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులను జిబిఆర్ విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాం డెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండ బాబు),విద్యాసంస్థల డైరె క్టర్లు బి రత్నా రెడ్డి, డివిఆర్‌ఏ పాపిరెడ్డి,కె హరినాథ్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి అభినందించారు.

అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్న లారీలు సీజ్

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - సీతానగరం: విశాలాంధ్ర పత్రికలో జోరుగా అక్రమ గ్రావెల్ తొలకాలు అనే కథనానికి అధికారులు స్పందిస్తూ మంగళవారం తెలవారుజామున అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత కొంత కాలంగా ఎటువంటి అనుమతులు లేకుండా అర్ధ రాత్రులు యద్దేచ్ఛగా అక్రమంగా సీతానగరం, కోరు కొండ రెండు మండలాల సరిహద్దు ప్రాంతాల్లో జెసిబి సహాయంతో అక్రమ గ్రావెల్ తొలకాలు జరుపుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఎస్ ఐ డి రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు జరిపి రెండు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు బదిలీ చేసినట్టు అన్నారు. ఎటువంటి అనుమతులు లేని అక్రమ మైనింగ్ జరిపితే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోంటామని ఎస్ఐ అన్నారు.

పంచాయతీరాజ్ టిఏలను మండల పరిషత్‌ల్లోనే ఉంచాలి

విశాలాంధ్ర - కడియం : పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారిని మండల పరిషత్తులలోనే ఉంచాలని కడియం మండలం జేగురుపాడు సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్, పంచాయతీ రాజ్ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్లుగా జిలాలో వివిధ మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఇటీవల జిల్లా డ్వామా ఆఫీస్ కు (మెమో నంబర్ 13/హెచ్ ఆర్/డ్వామా/ఈజీ/2024 ద్వారా) బదిలీ చెయ్యడం జరిగిందని, ఈ విధంగా జిల్లాలో వివిధ మండలాలలోని టెక్నికల్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న పదిహేను మందిని జిల్లా డ్వామా ఆఫీసుకి పంపించి వేయడం జరిగిందని, మండల పరిషత్ కార్యా లయంలోని టెక్నికల్ అసిస్టెంట్లును ఈవిధంగా బదిలీ చేయడం వలన వివిధ గ్రామాల్లో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మొదలు పెట్టిన వివిధ పనులు పెండింగ్ లో పడ్డాయని స్టాలిన్ పేర్కొన్నారు. కడియం మండలంలో 27 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉండగా, ప్రస్తుతం 16 మంది మాత్రమే ఉన్నారని, సిబ్బంది కొరత కారణంగా వివిధ గ్రామాల్లో పనులు నత్త నడకన నడుస్తున్నాయని తెలిపారు. ఎస్టి మేట్లు వేయటా నికి తీవ్ర జాప్యం జరుగు తుందని ఈపను లన్నీ మండల స్థాయిలో టెక్నికల్ అసిస్టెం ట్లు చూసుకునే వారని అన్నారు. వారిని ఇక్కడనుండి జిల్లా డ్వామాకు బదిలీ చేయడం వల్ల గ్రామాల్లో ఎక్కడపనులు అక్కడ ఆగిపోయాయని అన్నారు. అలాగే కడియం మండలంలో పూర్తి స్థాయి జేఈ లేకపోవడం వలన ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఇంచార్జ్ గా నియమించారని, కానీ అతనికి మండల అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఎవ్వరిని నియమించకపోవడం వల్ల మండల స్థాయిలో పనులు జాప్యం అవుతున్నాయని తెలిపారు. దీనివలన గ్రామాల్లో అభివృద్ది పనులకు నిధులు ఉన్నా కూడా పనులు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో అభివృద్ది పనులకు జాప్యం లేకుండా చూడాలని సర్పంచ్ స్టాలిన్ ఒక పత్రిక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ను కోరారు.

కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అద్దరి

విశాలాంధ్ర - ఆలమూరు : కొత్తపేట నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ (కాత్వ) నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. రావులపాలెంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండ పంలో కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో కాత్వ సమావేశం సోమవారం నిర్వహిం చగా ఆలమూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు కొత్తపేట నియోజకవర్గ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కాత్వ) అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా అడపా శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా అక్కిరెడ్డి సూర్యనారాయణ ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిక్కం మైనర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అద్దరి మాట్లాడుతూ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ముందుగా కమిటీ సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు. కాత్వ పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌లను మంజూరు చేయడంతో పాటుగా, కాపు విద్యార్థుల అభ్యున్నతికి వారి బంగారు భవిష్య త్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తానన్నారు.

వాడపల్లి ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి మండవ వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందజేశారు. తుని వాస్తవ్యులు ధనలక్ష్మి జ్యుయలర్స్, దాడిశెట్టి విష్ణుచక్రం, రామజ్యోతి, దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.2,20,000/-లు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి రూపాయలు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకుల్ను, అధికారులు పాల్గొన్నారు.

పళని క్షేత్రంలో ఎమ్మెల్యే నానాజీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కరప : పెహల్గాం ఉగ్రవాద దాడుల్లో భారత పర్యాటకులు 26 మంది మృతులు పాకిస్తాన్ బోర్డర్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందిన పౌరులు, దేశ సైనికులకు ఆత్మ శాంతి కలగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పళని క్షేత్రంలో ప్రత్యేక పూజలను జరిపించుట జరిగింది. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని తెలిపారు. పలని క్షేత్రంలో శ్రీ మురుగన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మృతిచెందిన అమరవీరులకు, పర్యాటకుల కుటుంబాలకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి కొండబాబు, ముద్రగడ రమేష్, బండారు మురళి, భోగి రెడ్డి గంగాధర్, వై పండు, కరప మండలం నుండి పాల్గొన్నారు.

పనికి ఆహార పథకం పనులు పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : పైన చెరువులో జరుగుతున్న పనికి ఆహార పథకం పనులు డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం చెరువులో ఉన్న నీరు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో కార్యదర్శికి సూచించారు. రాజుపాలెం తుల్యభాగ, పొలాలు వద్ద జరుగుతున్న పంట కాలువ తవ్వకాల పనులు ఎంఎస్ఎన్ రెడ్డి పరిశీలించారు. పనికి ఆహార పథకం పనుల్లో హాజరు పట్టికను పరిశీలించి డిప్యూటీ ఎంపీడీవో పలు సూచనలు చేశారు.

రిలీఫ్ ఫండ్‌తో ఆరోగ్య, ఆర్థిక భద్రత : మంత్రి కందుల

విశాలాంధ్ర - నిడదవోలు : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత తో పాటు ఆర్థిక భద్రత చేకూరుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో 23మంది బాధితులకు రూ. 19, 18, 415ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి దుర్గేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అం దిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌తో లబ్ధిదారుడికి ఆరోగ్య భద్రతతో పాటు అనారోగ్యం నుండి కోలుకున్న వ్యక్తి కుటుంబానికి అండగా నిలవడంతో ఆర్థిక భద్రత లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 91 మంది బాధితులకు 1 కోటి 16 లక్షల 53 వేల 394 రూపాయల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశామ న్నారు. ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందిన బాధిత కుటుంబాలకు సంబంధిత శాఖ ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రత్యేకంగా అందించామని దుర్గేష్ తెలిపారు. నిడదవోలు నియోజకవర్గం లోని ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామానికి చెందిన పశువులు కోల్పోయిన రైతులకు రూ.1.50 లక్షలు అందించామన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేద రోగుల చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో పేద కుటుంబాల పాలిట సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని దుర్గేష్ తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద వర్గాలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 లక్షల వైద్య సాయం అందిస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్ వైద్యసేవ క్రింద రాష్ట్రంలో 730 ఆస్పత్రులను ఎంప్యానల్ చేశామని తద్వారా 3257 వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. ఆర్థిక అభివృద్ధికి దోహదమయ్యే పేదవర్గాల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యసేవలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి దుర్గేష్ సూచించారు.

ఉత్తమ విద్యార్థినికి సన్మానం

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 590 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిన మండల కేంద్రమైన ఆలమూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థిని సూరపురెడ్డి కీర్తి భావనని మండల కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అభినందించారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో మంచి ప్రతిభతో రాణిస్తున్న కీర్తి భావన ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో జిల్లా కలెక్టర్ అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు కాపు సంఘం అధ్యక్షుడు చల్లా నానాజీ, గౌరవాధ్యక్షుడు రామానుజుల శేషగిరిరావు, ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం, సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు, కాపు సంఘం నాయకులు చల్లా వెంకటేశ్వర్రావు, అయితిరెడ్డి రమేష్, పడగా శ్రీనివాసు, కొప్పినీటి శ్రీనివాసు, శిరిగినీడి పట్టాభి, సూర్యనారాయణ, సామంతుల నాని, హెటల్ భాస్కర్రావు, గంటా వీర్రాజు, చిన్నం హరిబాబు, సత్తిబాబు, ఎలుగుబంటి సత్తిబాబు, పేరాబత్తుల భాస్కర్రావు, దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్య సంరక్షణ-ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - కాకినాడ : అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ , రూరల్ మండలాల స్థాయిలో "ప్రకృతితో సామరస్యం, సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై చిత్రలేఖనం , వ్యాసరచన పోటీలు మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడలో నిర్వహించారు. ఈ పోటీలలో విభిన్న పాఠశాలల నుండి 94 మంది విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ, జీవవైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలనీ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఉప గ్రంథాలయాధికారి ఇన్‌ఛార్జ్ కె కిషోర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లా డుతూ, విద్యార్థుల్లో జీవవైవిధ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శి పి రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బి సూర్యనారయణ, సినియర్ అసిస్టెంట్ ఎల్ వెంకటేశ్వరావు, ప్రముఖ ఇంద్ర జాలకుడు వివిస్వి రమణమూర్తి, గ్రంథాలయ సిబ్బంది యన్ రాజు, కె ప్రియ దర్శిని, జి దుర్గప్రసాద్, ఎవిఎన్ నాగేంద్ర కుమార్, వి అరుణ, టి వీర్రజు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే కృష్ణవేణి పిలుపునిచ్చారు. సిఐటియు, ప్రజా సంఘాల కమిటీ సమావేశం అన్నపూర్ణ అధ్యక్షతన మంగళవారం రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకుని ఈ దేశంలో యాజమాన్యాలకు బానిసలను చేస్తూ లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని, ఇది అమలు అయితే కార్మిక వర్గం ఉన్న హక్కులను కోల్పోతారని ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం కార్పొరేట్లకి కట్టబెడుతున్నారని అన్నారు. ఈ విధానాలు భవిష్యత్తులో కార్మిక వర్గం తీవ్రమైన అన్యాయం ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టే మే 20వ తారీకు జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కే సుజాత, ఎం మేరీ, రమ, సుబ్బలక్ష్మి, భవాని, రమాదేవి, దుర్గా పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలం లోని మర్రివీడు గ్రామం లో జాతీయ ఉపాధి హామీ పనులను ఏలేశ్వరం మం డల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ వేతనదారులతో ఆయన మాట్లాడారు. వేతన దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాసేపు వేతన దారులతో చర్చించి అనంతరం వేతన దారులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి తెలిపితే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఊలపల్లి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో రూ.304 లక్షలతో 33/11 కేవి విద్యుత్తు సబ్ స్టేషన్‌కు శంఖుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొడ్డిపాటి రవి కుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దా పురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఏపీఈపీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణానికి విచ్చేసిన మంత్రులు

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాదు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం నిడదవోలు పట్టణం లోని మంత్రి క్యాంప్ కార్యాలయానికి విచ్చేశారు. విచ్చేసిన రాష్ట్ర మంత్రులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ , జనసేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికారు. మంత్రులు ముగ్గురు కార్యాలయంలోనే కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లకు ప్రఖ్యాత శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి కందుల దుర్గేష్ బహుకరించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కాట్రేనికోన : రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదే శాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చెయ్యేరు గున్నేపల్లి గుడి వద్ద మంగళవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా దిశ ప్రివెన్షన్ యూనిట్ సిపిఎం శైలజ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ టీబి వైద్యాధికారిని భరత లక్ష్మీలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై అవగా హన కల్పించేందుకు కళాజాత బృందం వీధి నాటకం ప్రదర్శించింది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో చిన్నచూపు తగదన్నారు. క్షయ వ్యాధి నివారణ, ఎయిడ్స్ సంభవిస్తే ఏఆర్టీ మందులు ఎలా వాడాలో డాక్టర్లు వివరించారు.

కోతులను నిర్మూలించే దిశగా ఏలేశ్వరం నగర పంచాయతీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నగర పంచాయతీ పరిధి లోని నివాసాల్లో దాడి కి దిగుతున్న కోతు లను నిర్మూలించే దుకు ఏలేశ్వరం నగర పంచాయతీ నడుంబిగించింది. ఈ సందర్భంగా 350 కోతులను బోన్లో బంధించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని కోతుల బెడద ఎక్కువైందని అన్నారు. సమూహాలుగా వచ్చిన కోతులు నివాస గృహాలలోనికి ప్రవేశించి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు ఇంట్లో సామాన్లు బీభత్సం చేస్తున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో దాడికి దిగి అనేకమందిని గాయపరిచాయన్నారు. సమూహాలుగా దాడికి పాల్పడుతున్న కోతులను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను రప్పించి బోన్లో బంధిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు సుమారు 380 కోతులను బోన్‌లో బంధించినట్లు చెప్పారు. కాగా వాటిని అడవి ప్రాంతాల్లో సురక్షితంగా విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

సరిపల్లిలో కుట్టుశిక్షణా కేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సరిపల్లిలో అల్ ఇండియా ఓఎన్జిసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, రాజమండ్రి అసెట్ వారి అధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఉచిత కుట్టు మిషన్ సెంట ర్‌ను అధికారులు సందర్శించి, వివరాలను టీచర్ మహాలక్ష్మిని అడిగి తెలుసు కొని, ఓఎన్జిసిఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్‌ను అభినందించిన ఉప్పలగుప్తం తహసీ ల్దార్ వివిఎస్ దివాకర్, సర్పంచ్ గెడ్డం స్వరూప సురేష్ బాబు పాల్గొన్నారు.

భూముల పరాయీకరణ , పనుల పురోగతి వివరాలపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల , భూ సేకరణ ప్రక్రియ పురోగతి పై సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విమానాశ్రయ , దక్షిణ మధ్య రైల్వే, జాతీయ , రాష్ట్ర రహదారులు, పురపాలక, బిసి సంక్షేమ శాఖల పరాయికరణ భూముల అంశంపై రెవిన్యూ, సమ న్వయ శాఖల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివృద్ధి, సంక్షేమ, భవనాల , ఇతర నిర్మాణాల కు చెందిన 27 భూ సంబంధ అలీనేషన్ ప్రక్రియ, ప్రస్తుత యదార్ధ స్థితి పై ప్రాజెక్ట్ వారీగా సమీక్షించామని తెలిపారు. భూముల పరాయీకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు, అందుకు అనుగుణంగా తగిన అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఆయా భూముల పరాయీకరణకి చెంది కొవ్వూరు డివిజన్ లో 14 , రాజమండ్రి డివిజన్ లో 13 ఉన్నాయని అధికారులు తెలియచేశారు. రాజానగరం పెద్దాపురం ఏ డీ బి రహదారి , దక్షిణ మధ్య రైల్వే కు చెం దిన కాపవరం, జేగురుపాడు, మార్కొండాపాడు, నిడదవోలు, సింగవరం, శెట్టిపేట , ఆర్ అండ్‌బికి చెందిన నిడదవోలు, కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో మురుగునీరు శుద్ధి కేంద్రం, గంగోలు, సాగిపాడు, దొండపూడి, కరగ పాడు, పట్టిసీమ కొవ్వూ రు జాతీయ రహదారి, బిసి సంక్షేమ భవనాలకు చెందిన భూ సేకరణ ప్రాజెక్టుల పురోగతి పై శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావే శాల్లో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కే ఆర్ సి సి ఎస్డీసీ, ఇన్చార్జి జిల్లా హౌసింగ్ అధికారి డి. భాస్కర్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక,ఎన్ హెచ్ డైరెక్టర్ డి సురేంద్రనాథ్, ఏపీ ఈపీడీసీఎల్ సూప రింటెండ్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బీవీ గిరి, ఆర్ డి సి సి ఈ ఈ వై రవీంద్ర , ఆర్ అండ్ బి - డిఈ జి రూప్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే ఈ ఈ కే . అశోక్ కుమార్, కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్ డి అలీ పాల్గొన్నారు.

వైఆర్సికాలవ నీటి ఉధృతికి విద్యార్థి గల్లంతు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామంలో తొమ్మిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఏలేరు కాలువలో ఈతకు దిగడంతో ఇద్దరు నీటి ఉధృతి కొట్టుకుపోయారు. వారిలో ఒకరిని స్థానికులు రక్షించారు. మరొకరు గల్లంతయ్యారు. గ్రామానికి చెందిన పంది వీర వెంకట సత్యనారాయణ(విఘ్నేష్) గల్లంతవుగా అతని ఆచూకీ కోసం గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, పోలీస్ అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. స్థానికులచే రక్షించబడిన కాకినాడ సిరి అనే యువకుడ్ని ఏలేశ్వరంలో చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కాకినాడ మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏలేరు ప్రాజెక్టు అధికారులతోనూ, ఫైర్ సిబ్బందితోను పదేపదే మాట్లాడుతూ గల్లంతయిన యువకుడి ఆచూకీ వీలైనంత త్వరగా తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఏలేరు కాలువ నీటి ఉధృతిని తగ్గించాలని అధికారులతో మాట్లాడారు. ఫైర్ సిబ్బందితో మాట్లాడి గజ ఈతగాళ్లును రప్పించారు. సుమారు రెండు గంటలపాటు ఘటనా స్థలం వద్దే ఉండి ఏలేరు కాలువపై పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. సంఘటన స్థలం చేరుకున్న సీఐ బిఎస్ అప్పారావు, ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం పర్యవేక్షణలో గాలిస్తున్నారు.

మొక్కల పెంపకంతో ప్రకృతి సోయగాలు

- ప్రకృతి ఒడిగా నన్నయను తీర్చిదిద్దుతాం - వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

విశాలాంధ్ర - రాజానగరం : మొక్కలు పెంపుతో ప్రకృతి సోయగంగా నిలుస్తాయని ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.వి.శివరామ ప్రసాద్, డీన్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి తో కలిసి మంగళవారం పరిశీలించారు. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి అరుదైన మొక్కలను నాటాలని, బొటానికల్ గార్డెన్‌ను అభివృద్ధి చేయాలని పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో వృక్షాలు పెంచడం ద్వారా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం లభిస్తుందన్నారు. ఆ వృక్షాలు పక్షులకు ఆశ్రయమవుతాయని, మనకు నీడను అవసరమైన స్వచ్ఛమైన వాయువులు అందిస్తాయన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్ది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతామని చెప్పారు. నన్నయ వర్సిటీ ప్రాంగణం అంతా రాతి నేల అని వేడితో ఉంటుం దని, కాబట్టి ఈ ప్రాంతంలో విస్తారమైన మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయాన్ని అరుదైన మొక్కలు, చెట్లతో జీవవైవిద్యానికి నెలవుగా, ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్.వి.శివరామ ప్రసాద్ మాట్లాడుతూ వీసీ ఆహ్వానం మేరకు విశ్వవి ద్యాల యాన్ని పరిశీలించామని, అటవీశాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విశ్వ విద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి ఏ ఏ ప్రాంగ ణంలో మొక్కలు అవసరమో గుర్తించి వాటి స్థానంలో మొక్కలు వేస్తామన్నారు. వీసీ సూచన మేరకు వర్షాకాలం నాటికి విశ్వవిద్యాలయం ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు.

సిహెచ్‌సీలో స్టాఫ్ నర్సులకు సన్మానం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరిన్టెంట్ డాక్టర్ సౌమ్య మైకెల్ ఆధ్వర్యంలో నర్స్ డే స్టాఫ్ నర్సులు అందరికీ ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సూపరిన్టెంట్ సౌమ్య మైకెల్ మాట్లాడుతూ స్టాఫ్ నర్సెస్‌లు మానవ సేవే మాధవ సేవగా భావించి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందిస్తు మన ఆసుపత్రి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డా కన్యా కుమారి, డా వెంకటరత్నం, డా వినయ్, డా రఘు రామ్, డా శ్వేత మరియు హెడ్ నర్స్ ఎస్‌కె బేగం, నర్సులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

హోమియోపతి ఆసుపత్రికి పూర్వవైభవం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ గ్రామంలో ఎంతో ప్రాచుర్యం ఉన్న హోమియోపతి వైద్యశాలకు గత వైభవం సంతరించుకుంది. గత కొన్ని ఏళ్ళుగా ఈ వైద్యశాలకు వైద్యులు లేకపోవడంతో ఈ వైద్యశాలకు వచ్చే రోగులకు నిరాశ ఎదురైంది. గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) ఈ ఆసుపత్రికి వైద్యులను నియమించాలంటూ నియోజకవర్గ పెద్దలతో జరిపిన చర్చలు ఫలించడంతో ఈ ఆసుపత్రికి డాక్టర్ మిధున్ (ఎండి), డాక్టర్ రవి రాజశేఖర్ (ఎండి) ఇద్దరు వైద్యులను నియమించారు. దీంతో వైద్య శాల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కాగా ఈ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందించేందుకు తాడి శ్రీనివాసరెడ్డి సుమారు రూ.10 వేల ఆర్థిక సహాయంతో మందులను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి ఆసుపత్రి వైద్యులకు అందించారు. దీంతో హోమియోపతి వైద్యం జొన్నాడ పరిసర గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

భూదాన యజ్ఞం బోర్డు భూములను బాధితులకు ఇప్పించండి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: జంగారెడ్డి గూడెం మండలం తాడు వాయి గ్రామంలో నాలుగు దశాబ్దాల క్రితం పేదలకు పంపిణీ చేసిన భూదాన యజ్ఞం బోర్డు భూములు గ్రామంలో పెత్తందారులు ఆక్రమించుకున్నారని, వారి నుండి తిరిగి బాధితులకు ఇప్పించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై సీపీఐ నాయకుల బృందంతో పాటు బాధితులు తహసీల్దారును కలిసి వారికి జరిగిన అన్యాయంపై వివరించారు. స్పందించిన తహసీల్దారు బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం భూదాన యజ్ఞం బోర్డు పేదలు నిరుపేదలకు తాడువాయి పంచాయతీలో 103 మంది పేదలకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున 103 ఎకరాలు పంపిణీ చేశారన్నారు. ఇందులో కొంతమంది వారి ఆర్థిక అవసరాల నిమిత్తం గ్రామంలో కొందరు పెద్ద రైతులకు కౌలుకు ఇచ్చినట్టు తెలిపారు. ఇది ఆసరా చేసుకున్న పెద్దలు అప్పటి రెవెన్యూ అధికారులతో మిలాఖత్ అయిన పెద్దలు పట్టాలు పొందారని విషయం తెలుసుకున్న పేదలు కౌలుపేరుతో మమ్మల్ని మోసం చేశారని వేడుకుంటున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదన్నారు. మంగళవారం సిపిఐ నాయకుల చొరవతో తహసీల్దారును కలిసి సమస్య వివరించినట్టు తెలిపారు. ఇప్పటికైనా భూదాన యజ్ఞం బోర్డు ఎవరికైతే పట్టాలు ఇచ్చిందో తిరిగి వారికే ఆ భూమిని ఇప్పించాలని సిపిఐ నాయకులు తహసీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొలిమే బాల యేసు, సిపిఐ మండల నాయకులు సుంకర రాధాకృష్ణ, చందా త్రిమూర్తులు, కంకిపాటి రామారావు, పత్తిపాటి చంద్రయ్య, పునుగుమాటి శివ, బాదిన వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చోరీ సెల్ ఫోన్లు కొని ఇబ్బందులకు గురికావద్దు : ఎస్పీ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : చోరీకి గురైన సెల్ఫోన్లను కొనుగోలు చేసి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సూచించారు. సెల్ ఫోన్లు చోరీ చేసే నిందితులు తక్కువ ధరకు వాటిని విక్రయించడంతో పాటు వివిధ నేరాల్లో వినియోగిస్తున్న కారణంగా వాటిని కొనుగోలు చేస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ఎస్పీ గుర్తు చేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఎస్పీ కిషోర్ సెల్ఫోన్లను అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఏలూరులోనికి జిల్లా ఎస్పీ కార్యాలయ సమీపంలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి ఎన్.సూర్యచంద్రరావు తో కలిసి 15వ విడతగా రికవరీ చేసిన రూ.71.28 లక్షలు రూపాయలు విలువైన 594 సెల్ఫోన్లను సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు రూ.5.75 కోట్లు విలువ కలిగిన మొత్తం 2,976 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వివరించారు. చోరీకి గురైన వస్తువులు కొనుగోలు చేసిన లేదా విక్రయించిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 317 ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్, అధికారులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

జగన్మోహిని కేశవ స్వామికి విరాళం



విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలీ గ్రామంలోని వెలిసిన పురాతనమైన దేవాలయాల్లో విశిష్ట కలిగిన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. ఆలయంలో ఈ ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు స్వామి వారు దర్శనం ఇస్తారు. హైదరాబాద్ వాస్తవ్యులు అక్కిరెడ్డి కుషాల్ వారు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ ఉ గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116లు విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, కార్యనిర్వహణ అధికారి వెంకట రమణమూర్తి, శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం, చరిత్ర కలిగిన పుస్తకం, శేష వస్త్రాలతో సత్కరించారు.

కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోటలో నూతనంగా ఏర్పాటు చేసిన తహశీల్దార్ కార్యాలయాన్ని, ఐసిడిఎస్ కార్యాలయాన్ని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, శాసన సభ్యులు చిన్న రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పెద్దాపురం నియోజవర్గం శాసనసభ్యులు సభాధ్యక్షులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సొంతభవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని కోటను ప్రభుత్వం వచ్చిన తర్వాత 11 నెలలో 100 కోట్లు అభివృద్ధి చేశామని రిజిస్టర్ ఆఫీస్ పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విజనున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. రెవెన్యూ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప హోం మంత్రిగా డిప్యూటీ సీఎంగా పనిచేసి పెద్దాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభి వృద్ధి చేశారని, ఆయన కోరిన రిజిస్ట్రేషన్ కార్యాల యం ఏర్పాటుకు నిధులు విడుదల చేస్తామని ఆయనలాగే మా నియోజకవర్గాలు కూడా అభివృద్ధి చేసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. స్థానిక వైసీపీ కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ మురికివాడలా ఉండే బలుసుల పేటను ఎంతగా అభివృద్ధి చేయడం చినరాజప్పకే సాధ్యమని అన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని చేసేం దుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే బాబు, రెవెన్యూ శాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు, తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు,

ఆకస్మిక విపత్తులపై మాక్‌డ్రిల్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు,వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేం దుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు.మంగళవారం ఏలూరు కలక్టరేట్‌లో అనుకోని విపత్తులు సంభవించిన పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్న ద్ధతను గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గంధరగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. ఇది వాస్తవ సంఘటనలో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు.ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్ని మాపక సేవలు,ఎస్డిఆర్ఎఫ్,పోలీసులు,వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు, ఎన్ సిసి,విద్యుత్ శాఖ,తదితర బహుళ విభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాలను అన్నింటిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా ఫైర్ ఆఫీసరు సిహెచ్.రత్నబాబు, 3టౌన్ సిఐ కోటేశ్వరరావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్‌కుమార్, ఎన్. టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్,బి.సి. కార్పో రేషన్ ఈడి ఆర్.వి. నాగరాణి,కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, తహశీల్దారు జి. శేషగిరి, కలెక్టరేట్ సిబ్బంది, ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

16న కలెక్టరేట్‌లో మాక్ డ్రిల్

- జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు

విశాలాంధ్ర - కాకినాడ : భవనాలు కూలడం, అగ్ని ప్రమా దాలు వంటి విపత్తు లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా రక్షణ, సహాయ యంత్రాంగ సంసిద్ధత పరిశీలనకు ఈ నెల 16వ తారీఖు ఉదయ కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం డిఆర్ఓ చాంబరులో జిల్లా ఎమర్జెన్సీ ఆపరేషన్స్ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ సూచనల కనుగుణంగా శత్రుదాడుల వల్ల గాని, ఆకస్మికంగా గాని భవనాలు కుప్పకూలడం, అగ్ని ప్రమాదాలు జరిగితే సివిల్ డిఫెన్స్ ప్రిపేర్ నెస్ వ్యవస్థ ద్వారా పౌర రక్షణకు తక్షణం స్పందించేందుకు వివిధ శాఖల సమన్వయంతో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. విపత్తు సమయాల్లో చేపట్టవలసిన ప్రామాణిక రక్షణ, సహాయక చర్యలను ఆయా శాఖలకు నిర్దేశించామన్నారు. మాక్ డ్రిల్‌లో పరిశీలించిన అంశాల ఆధారంగా రక్షణ, సహాయ వ్యవస్థలను మరింత సుదృఢం చేయడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, డిఈఓసి నోడల్ అధికారి, లాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్డిసి డి భారతి, జిల్లా అగ్నిమాపక అధికారి పివిఎస్ రాజేష్, ఎస్డిఆర్ఎఫ్ ఎస్ఐ యు ఆంజనేయస్వామి, డిటిసి కె శ్రీధర్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

క్వారీలో గుంతలను పూడ్చటానికి తగిన చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్ ఎమ్ సి, మైన్స్, ఆర్ అండ్ బి తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ నగరం సమీపంలోని , రామదాసు పేట, సుబ్బారావు నగర్‌లోని మెటీరియలాజికల్ బెల్టు లో మూడు దశాబ్దాలుగా రోడ్డు మెటల్ క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు. క్వారీ లీజు పొందిన 51 సంస్థలు మెటల్ తవ్విన అనంతరం క్వారీని మట్టితో పూడ్చాలి అనే నిబంధనని పాటించలేదనే విషయం తెలియ వచ్చిందన్నారు. ఈ క్వారీల వల్ల సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వినియోగించే రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ రహదారి మార్గంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని లీజు దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, దానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు లైటింగ్, సైన్ బోర్డులు, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన లీజు దా రుల వివరాలను అన్ని శాఖలకు పంపాలని, రిక్లమేషన్ చార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రాజేంద్రనగర్, సుబ్బారావు పేట, నెహ్రూ నగర్, బర్మా కాలనీ, బత్తిన నగర్, సంజీవయ్య నగర్, సింహాచల నగర్, రామదాసు పేట, ఆనంద నగర్‌లో 22ఏ భూముల క్రమ బద్ధీకరణ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో నగరపాలక కమిషనర్ కేతన్ గార్గ్, మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు ఫణి భూషణ్ రెడ్డి, నగర ప్రణాళిక అధికారి కోటయ్య, ఎస్ఈ ఎమ్. సి.హెచ్. కోటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఎస్ బి వి రెడ్డి, డీపీఆర్వో వై బాలకృష్ణ పాల్గొన్నారు.